05ATP17_05ATP17.qxd 17-11-2025 PM 11:28 Page 1



## జిల్లా మహాసభల పోస్టర్లు విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**

ఈ నెల 27, 28 తేదీల్లో గార్లదిన్నెలో జరిగే 13వ జిల్లా మహాసభల పోస్టర్లను పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి మాట్లాడుతూ స్వామినాథన్ కమీషన్ సిఫారసు ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి అన్ని పంటలకు మద్దతు ధర నిర్ణయించాలన్నారు. రైతుల పంటలను ప్రభుత్వం సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలన్నారు. రైతులను అప్పుల ఊబి నుంచి రక్షించేందుకు కేరళ తరహాలో రుణ విముక్తి చట్టం రైతుల పట్ల రుణాలు మాఫీ చేయాలని, చీని మార్కెట్ యార్డులో దళారి వ్యవస్థ రద్దుచేసి వేలంపాట ద్వారా అమ్మకాలు జరపాలన్నారు. సూట్ తీసుకునే విధానం అరికట్టాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు ఆపాలన్నారు. ఉచిత విద్యుత్ కొనసాగించాలని, సోలార్ పేరుతో బలవంతపు భూసేకరణ ఆపాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలన్నారు. ఉచిత పంటల బీమా పథకం వర్తింప చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ఆదిరిత పరిశ్రమలు నెలకొల్పాలని ఎరువులు విత్తనాలు పురుగుమందులు పండ్ల మొక్కలు డ్రిప్పు మందులు రైతు సేవా కేంద్రాల ద్వారా అందించాలని, డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, సబ్సిడీలు పెంచాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు బి.భాస్కర్‌రెడ్డి, మండల నాయకులు వెంకటశివారెడ్డి, టి.పెద్దయ్య, జె.పెద్దయ్య, వి.కుల్లాయప్ప, జి.ఆదినారాయణ, అన్నయ్య, ప్రసాదు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

**యాడికి, నవంబర్ 17 ప్రభాతవార్త**



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకుడు

రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని కోరుతూ సోమవారం అనంతపురంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యాడికి మండల సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నా చేనేత కార్మికులకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, మరమగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామని హామీ ఇచ్చారని అయితే విద్యుత్ అధికారులను అడిగితే తమకు ఎటువంటి సమాచారం లేదని వ్యంగ్యంగా సమాధానమిస్తున్నారన్నారు. యాడికి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై పలుమార్లు ఫిర్యాదు చేసనా స్పందన కరువైందని, యాడికి మండల కేంద్రంలో ప్రతి సోమవారం గొర్ల సంత నుండి వచ్చే ఆదాయ వనరు పంచాయతీ నిధులకు జమ కానీయకుండా కొందరు తమ సొంత జేబులో నింపుకుంటున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యాడికి సిపిఐ నాయకులు వద్దే రాముడు, శివశంకర్, తదితరులు వున్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు





శివునికి పూజలు నిర్వహించిన దృశ్యం, భోజనాలు వడ్డిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**

కార్తీకమాసం నాల్గవ సోమవారం పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్‌లో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. బలిజ సంఘం నాయకులు మాసూలు ప్రసాద్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఉన్న శ్రీశివకామేశ్వరి సీతారాముల ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఘంటసాల గానసభ పాటలకచేరిని ఏర్పాటు చేశారు. బలిజ సంఘం నాయకులు మాసూలు ప్రసాద్, చిట్యాల సుబ్రమణ్యం, చింతమాను వెంకటనారాయణ, పగడాల జయకృష్ణ, పూజారి గురుస్వామి, కూరగాయల పెద్దమల్లేష్, కృష్ణరంగయ్య, చల్లా కృష్ణయ్య, కటారి హరి, గాజుల పుల్లయ్య, తదితరులు వనభోజనానికి హాజరైన వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ప్రతి ఏడాది బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది.

## వివాహ వేడుకకు ఫయాజ్‌బాషాను ఆహ్వానించిన ప్రకాష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**



ఫయాజ్‌బాషను ఆహ్వానిస్తున్న ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురు మోక్షిత విష్ణుప్రియారెడ్డి వివాహ కార్యక్రమనికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి, హిందూపురం పరిశీలకుడు హీరాపురం ఫయాజ్‌బాషాకు ఆహ్వానపత్రిక అందచేసి సాధారంగా ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని ప్రకాష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అయనతో పాటు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ఉన్నారు.

## శ్రీబసవేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు

**యల్లనూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



యల్లనూరు మండల కేంద్రంలోని పాతపేటలో వెలసిన శ్రీబసవేశ్వరస్వామికి అర్చకులు సోమవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కార్తీకమాసం నాల్గవ సోమవారం పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## వివాహానికి ఆహ్వానించిన ప్రకాష్‌రెడ్డి



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని వివాహానికి ఆహ్వానిస్తున్న ప్రకాష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కూతురి వివాహానికి హాజరుకావాలని తాడిపత్రి పట్టణంలోని ప్రముఖులను సోమవారం ఆహ్వానించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు సీనియర్ నాయకులు పేరం నాగిరెడ్డి, రాప్తాడు నియోజకవర్గ పరిశీలకులు కొనుదుల రమేష్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతకు వివాహ ఆహ్వానపత్రికలు అందచేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వారిని కోరారు.

## వెల్లుట్ల గ్రామంలో కోటి సంతకాల సేకరణ



సంతకాల సేకరణలో పాల్గొన్న వైసిపి నాయకులు

**పుట్లూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామంలో వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో సోమవారం కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలంటూ స్థానిక నాయకులు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిరసన తెలిపారు. శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు పుట్లూరు మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్లుట్ల గ్రామంలో వైఎస్ఆర్‌సిపి గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ కుమ్మనమల రామకృష్ణ, వైసిపి నాయకులు బాలరాజు, శేఖర్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరయ్య, నారాయణస్వామి, తిరుపతయ్య, అశిత్తు, కృష్ణయ్య, పవన్, అనిల్, ఓబులయ్య, పెద్దకాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**పుట్లూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 109 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, వెన్నపూస నారాయణరెడ్డి, మూల వెంకటసుబ్బయ్య, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో కంటి వైద్యశిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, నవంబర్ 17 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్ర పరిధిలోని, కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్‌రాజు, డాక్టర్ సునీత అగాపే ఆశ్రమంలోని వారితో పాటు వైద్యశిబిరానికి వచ్చిన దాదాపు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా 80 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందచేశారు. అంతేకాకుండా 10 మందిని ఉచిత ఆపరేషన్ల కొరకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఏమిమా, బాష, తదితరులు పాల్గొన్నారు.

## 72వ అఖిలభారత సహకార ఉత్సవము



కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కె.చంద్రశేఖర్‌నాయుడు

**నంబులపూలకుంట, నవంబర్ 17 ప్రభాతవార్త**

అఖిలభారత సహకార వారోత్సవాలు ప్రాధమిక వ్యవసాయసహకార సంఘంలో 72వ అఖిలభారత సహకార ఉత్సవము సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘము చైర్‌పర్సన్ కే.చంద్రశేకర్‌నాయుడు, సబ్ డివిజినల్ సహకార అధికారి ఎల్.ప్రభావతి, సంఘము సిబంది డి.బాబా ఫక్రుద్దీన్, సీఈఓ, సి.సుమశ్రీ, శ్రీరాములు జనార్దన్ నాయుడు, డైరెక్టర్లు మల్‌రెడ్డి, లక్ష్మీనాయిక్, రైతులు హాజరయ్యారు. సంఘము అభివృద్ధిపై, ఆత్మనిర్భర భారత సాధకాలుగా సహకార సంఘములు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. రైతులకు లోన్స్ గురించి, ఈపాక్స్వారా ఆన్లైన్‌లో అన్ని రకాల సేవలు అందిస్తున్నాము అని తెలియజేసారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

**శింగనమల, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, సభ్యులు, సహకార సంఘం విద్యాధికారి ఎంబి మురళీమోహన్, మానిటరింగ్ అధికారి ఎస్.మహబూబ్ దౌలా, సీనియర్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సంఘం సభ్యులు అందరూ కొత్తగా నిర్మించుకున్న గోడౌన్లను శింగనమల, తరిమెల సోదనపల్లి గ్రామాల్లో ఉన్నవాటిని వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా శింగనమలలో నిరూపయోగంగా ఉన్న భవనం రిపేరీ చేయించి దానిని ఫంక్షన్ హాల్‌గా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం నిర్వాహణ అధికారి కె.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటపై రైతులకు శిక్షణ



రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

**అమడగూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**

అమడగూరు మండల పరిధిలోని ఆదర్శ రైతు సంఘం వాసన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు వేరుశనగ పంటపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ప్రధాన శాస్త్రవేత్త మాధవిలత మాట్లాడుతూ వేరుశనగ కాయల రకాలు వాటి దిగుబడులు యాజమాన్య పద్ధతుల గురించి తెలియచేశారు. కే6, కదిరి, లేపాక్షి, వశిష్ట, తదితర రకాల విత్తనాల గురించి రైతులకు తెలియచేశారు. బ్రీడర్ సీడ్ ఇచ్చి రైతు పండించిన తర్వాత తిరిగి మళ్ళీ బై బ్యాక్ పద్ధతి ద్వారా కొంటామని తెలియజేశారు. వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వేరుశనగ పంటలో తెగుళ్ల గురించి వివరించారు. పంటలకు వైరస్ రాకముందే తగు జాగ్రత్తలు మెలకువలు తీసుకొని యాజమాన్య పద్ధతులు పాటించి వైరస్ నివారణ చర్యలు కలుపు నివారణ మొదలగు సస్యరక్ష పద్ధతులు పాటించాలన్నారు. శాస్త్రవేత్త శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ పంటలో తెగుళ్ల వాటి గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త భాస్కర్‌రెడ్డి మాధవిలత, శ్రీనివాస్‌నాయక్, ప్రియాంక, వాసన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉత్తప్ప, ఆదర్శ మండల రైతు సంఘం అధ్యక్షురాలు అరుణమ్మ, గాయత్రి, వాసన్ సంస్థ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవలు మరవలేనివి

**- సాయి భక్తుడు ఇడగుట్ట ఆంజనేయులు**

**ఓబుళదేవరచెరువు, నవంబర్ 17, ప్రభాతవార్త**



కేక్ కోస్తున్న ఆంజనేయులు, పాత్రికేయులు

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ మరవలేని వని సాయి భక్తుడు, వడ్డెర సేవా సంఘం మండల అధ్యక్షుడు ఇడ్డగుట్ట ఆంజ నేయులు కొనియాడారు. సత్యసాయి శతజయంతిని పురస్కరించుకుని సోమ వారం స్థానిక ఎంపిడీఓ కార్యాలయ సమావేశ భవనంలో సత్యసాయి జయంతి వేడుకలు నిర్వహించారు. సత్యసాయి చిత్ర పటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి కొబ్బరి కాయకొట్టి పూజలు నిర్వహించి కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయలు మాట్లాడుతూ సత్యసాయి బాబా మానవసేవే మాధవ సేవ అన్న నినాదంతో ప్రజలకు తాగునీరు, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య, సూపర్ స్పెషాలిటీ అసుపత్రులు స్థాపించి మెరుగైన వైద్యం అందించారన్నారు. సత్యసాయి శివైక్యం పొందినప్పటికీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ద్వారా నేటికీ అన్ని సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మండల పాత్రికేయ బృందంను శాలువలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, యూనిట్ ఇన్‌చార్జ్ దండగల చన్నకేశవులు, డీలర్ గంగులప్ప, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి, ఏపిఓ మంజుల, టిపి ఆంజనేయులు, ఎఫ్‌ఏ రామాంజినేయులు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

## రైతులకు ఉలవలు పంపిణీ

**అమడగూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమడుగూరు పంచాయతీలో వివిధ గ్రామాల రైతులకు వ్యవసాయాధికారి వెంకటరమణాచారి ఆధ్వర్యంలో ఎన్‌పిఐ శిరీష సోమవారం రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకంలో భాగంగా ఉలవలు రావడం జరిగింది. ఒక్కొక్క రైతుకు 10 కిలోల చొప్పున ఒక్కొక్క ప్యాకెట్ 130 రూపాయల చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఆర్గానిక్ కన్వీనర్ చింత శరత్‌కుమార్‌రెడ్డి, మండలం అధ్యక్షులు రామిశెట్టి వేమనారాయణ, సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, ఐ.సురేంద్రరెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో ఘన సన్మానం



ఎంపీడీవో సత్కరించిన గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ ఆర్టీసీ సూపర్వైజర్ ఉత్తన్న.

**నల్లచెరువు నవంబర్ 17, ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయం నందు నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ రెడ్డి కి మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ గ్రామ కార్యదర్శి నరేష్ కుమార్ కదిరి డిపో ఆర్టీసీ సూపర్ ఉత్తన్న సోమవారం ఎంపీడీవోకు పూలమాలలు వేసి శాలలు తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సమస్యలపై ప్రజల పట్ల ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకు రావాలని పరిష్కరిస్తామని. గ్రామ సర్పంచ్‌కు పంచాయతీ కార్యదర్శికి తెలిపారు

## శివాలయానికి పోటెత్తిన భక్తులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 17 ప్రభాతవార్త**

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో బుక్కరాయసముద్రం గ్రామ సమీపాన ముసలమ్మకట్టవద్ద వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు స్వామి వారిని దర్శించు కోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారని దేవాలయం ప్రదాన అర్చకులు శ్రీ అన్నామలైస్వామిజీ తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ స్వామి వారికి ఉదయం గణపతి పూజ,కలశపూజ,రుద్రాభిషేకం,అభిషేకం నిర్వహించారు.శ్రీ కాశీ విశ్వనాథుడు స్మశానరుద్రుడు రూపంలో భక్తులకు దర్శినమిచ్చారు. శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయింత్రం మహామంగళహారతి అనంతరం కాశీలో నిర్వహించే పద్దతిలో కోనేరులో గంగ హారతి నిర్వహించారు. గంగ హారతిని తిలకించడానికి భక్తులు పోటెత్తారు.ఈ కార్యక్రమంలో అర్చకులు మణికంఠ, రమణ, అమ్మవారిస్వామి,తోపాటు శివస్వాములు భక్తులు తదితిరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు జాబితాను సరిచూసుకోండి

**యల్లనూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**

ఖరీఫ్-2025 పంట కాలానికి సంబంధించి తుది పంటల నమోదు జాబితా సిద్ధమైందని మండల వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల నమోదు జాబితాను తమ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో (ఆర్ఎస్‌కె) ఉంచడం జరిగిందన్నారు. కావునా ఏమైనా తప్పులు వుంటే రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి సరి చేయించుకోవాలని ఆయన తెలియచేశారు.

## సోషలిజమే అసలైన ప్రత్యామ్నాయం

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**




పట్టణంలో ప్రదర్శనను నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

**కదిరి, నవంబర్ 17 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

అసలైన అభివృద్ధికి కార్మికులు కర్షకులని వారి మనుగడకు సోషలిజమే అసలైన ప్రత్యామ్నాయం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం సిపిఎం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోషలిస్టు విప్లవాత్మకోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహం నుంచి కోనేరు సమీపంలోని ఎస్‌కె ఫంక్షన్ హాల్ వరకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఎర్రచొక్కాలు, ఎర్రచీరలు ధరించి పట్టణంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్‌కె ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ వార్షికోత్సవం-విశిష్టత అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.నివాసరావు హాజరై మాట్లాడుతూ.. రష్యాలో దున్నే వానికే భూమి, పరిశ్రమలపై కార్మికుల హక్కు, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పన, ఆహార భద్రత సైతం సోషలిస్టు ప్రభుత్వం బాధ్యతగా అందించిందన్నారు. కమ్యునిస్టులకు పాలన చేయడం రాదని ఎద్దేవా చేసిన పెట్టుబడి దారులు ముక్కున వేలేసుకునేలా అందరికీ ఉపాధి కల్పించి 1934లో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మూసివేసేలా పాలన సాగించిందని వివరించారు. వన్‌విజన్ వన్ డైరెక్షన్ అన్నది తమ ప్రభుత్వ విధానం అని దానికి అనుగుణంగా యంత్రాంగం పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం పూర్తిగా అసంబద్దమని పెట్టుబడి దారి వ్యవస్థలో వన్ డైరెక్షన్ పని చేయదన్నారు. బాబు విజన్ కంటే పుచ్చల పల్లి సుందరయ్య 1946లో దేశంలో స్వాతంత్ర్యం రాకముందే విశాలాంధ్రలో ప్రజారాజ్యం పేరుతో విజన్ ప్రవేశ పెట్టారన్నారు. శక్తికొద్ది పని పనిని బట్టి ఫలితం, సోషలిస్టు నినాదం అన్నారు. అమెరికాలో 63 శాతం యువత సోషలిస్టు ఆలోచనల వైపు మొగ్గు చూపుతున్నారని ఇది శుభ పరిణామం అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుతో 1.60లక్షలు మందికి ఉద్యోగాలు ఇస్తామని విద్యాశాఖ మంత్రి అపద్దాలు చెబుతున్నారని, వాస్తవానికి 10 వేలమందికి కూడా ఉద్యోగాలు రావన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, సిపిఎం సీనియర్ నాయకులు ఓబులు, సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, కమిటీ సభ్యులు దిల్షాద్, శ్రీనివాసులు, జివిల్ నరసింహులు, లక్ష్మీనారాయణ, జంగాలపల్లి పెద్దన్న, హరి, జగన్, నాయకులు సాంబశివ, రామ్మోహన్, బాబ్జాన్, సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిలు, నాయకులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ పరీక్షలను పరిశీలించిన అధికారులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**



పరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో యూజీ న్యాయ విద్యా నాల్గవ, ఆరవ, ఎనిమిదవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించబడు తున్నాయి. ఈ సందర్భంగా శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జి.వి. రమణ, పరీక్ష విభాగ పర్యవేక్షణాధికారి శ్రీరాములు నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, పరీక్షల విభాగపతి తిరుమలేష్, ఉప పరీక్షా విభాగాధిపతులు చంద్రశేఖర్, జి.ఎల్.ఎన్.ప్రసాద్, పూల్ సింగ్ తదితరులు పరీక్షల నిర్వహణను తనిఖీ చేసారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోండి

**అనంతపురం సిటీ, నవంబర్ 17 ప్రభాతవార్త**



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వైసిపి నేతలు

అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వైసిపి నేతలు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతి నాయుడు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసనాయక్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌లు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మార్చి, ఏప్రిల్ నెలలో అకాల వర్షాల వల్ల పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి, పెద్దవడుగూరుతోపాటు అనేక ప్రాంతాలలో కురిసిన వర్షాలకు అరటి, మొక్కజొన్న, దానిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయా యన్నారు. అప్పట్లో జిల్లా కలెక్టర్ సైతం రూ.47.47 కోట్లు న ష్టం జరిగినట్లు ప్రభుత్వానికి సైతం నివేదించాన్నారు. ప్రభుత్వం ఇంత వరకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త**

58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం 4వ రోజు కవి సమ్మేళనం నిర్వహించారు. సాయంత్రం జరిగిన సమావేశంలో అనంతపురం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా రెవిన్యూ అధికారి మాలోల హాజరయ్యారు. ఆ తదుపరి సంస్కృతిక కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి రమ, డిప్యూటీ లైబ్రరియన్ పి కమ్మన్న, సహా గ్రంధాలయాధి కారి డి.గోవిందు, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జిఎమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఎపిఎస్‌టి కమిషన్ మెంబర్ ఎరికల వెంకటప్పను సన్మానించి, అభినందనలు తెలుపుతున్న ఉమ్మడి జిల్లాల ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, తెలుగుయువత అధికార ప్రతినిధి వై.వెంకట్రామయ్య

## గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త


మాట్లాడుతున్న కవి కటిక మనోహర్

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో 58 గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి శాఖ, కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవికటిక మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ..కవితలు కథలు ప్రజలపై ఏవిధమైన ప్రభావాన్ని చూపిస్తాయి అనేక అంశాలపై, ఈ సందర్భంగా వివరించారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయరాం పాఠకులు, సంతోష్, నారాయణస్వామి, భూపతి రెడ్డి, సతీష్, శ్రేయాన్స్, శ్రీరామ్, నాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ బేస్‌బాల్ పోటీలకు కుంటిమద్ది విద్యార్థినిలు ఎంపిక

రామగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురంలోని ఆర్డిటి గ్రౌండ్‌లో జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్-17 జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ బేస్‌బాల్ ఎంపిక పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలలో కుంటి మద్ది ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.జనని సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలు ఈనెల 20వ తేదీ నుంచి పశ్చిమగోదావరిలోని వీర వాసరంలో జరుగును. అదేవిధంగా అదేపాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.సింధు కూడా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలు డిసెంబర్ మొదటి వారంలో నంద్యాల జిల్లాలోని అహోబిలంలో జరుగుతాయి. ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్రా ఓబులేసుని పాఠశాలఇంచార్జ్, ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ జగన్నాథం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి గ్రామానికి మరి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జిల్లా యువజనోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు

పుట్టపర్తి కల్చరల్, నవంబర్ 17 ప్రభాతవార్త

యువజనోత్సవాలలో భాగంగా ఈ నెల 20న ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, కదిరి, శ్రీసత్యసాయిజిల్లాలో జిల్లాస్థాయి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లాయువజన సంక్షేమఅధికారి, ఆన్‌సెట్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యన్.రవిశంకర్‌రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇందులో 15 నుంచి 29 వయస్సుగల యువతీ, యువకులు జానపద నృత్యం(గ్రూప్), జానపద పాట(గ్రూప్), కథారచన, పెయింటింగ్, ప్రసంగం పోటీ (హిందీ లేదా ఇంగ్లీష్ మాత్రమే), కవితా రచన (పోయెట్రీ రైటింగ్), ఆవిష్కరణ-సైన్స్ మేళ(ఇన్నోవేషన్-సైన్స్ మేళా) పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొని గెలిచిన విజేతలు రాష్ట్రస్థాయిలో, రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. మరిన్ని వివరాలకు 9959517370, 8142358911, 9849913062 నెంబర్లలో సంప్రదించాలని, ఆన్ సెట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి యన్.రవిశంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా శంకరేశ్వరునికి కార్తిక మాస వేడుకలు..అన్నప్రసాద వితరణ


శంకరేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం


కార్తిక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

అగళి, నవంబర్ 17 ప్రభాతవార్త

కార్తిక సోమవారం పురస్కరించుకుని స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. శంకరేశ్వరస్వామి మూలవిరాట్‌ను వివిధరకాలపూలతో అలంకరించారు. వేకువ జామునుండే స్వామికి అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె,చెక్కెర, చెరుకుగడలతో అభిషేకంచేశారు. అనంతరం మహా మంగళహారతి అయిన తర్వాత ప్రసాదాన్ని వితరణ చేశారు. లింగాయత్ కులస్తులు ప్రత్యేకంగా స్వామివారికి ప్రసాదాన్ని వితరణ చేశారు. గ్రామస్తులు, యువకులు సైతం మధ్యాహ్నం ప్రసాదాన్ని వితరణ గావించారు. మహిళలు వేకువజామునే స్నానం ఆచరించి కార్తిక దీపాలను వెలిగించారు. కార్తిక దీపం వెలిగించడానికి ముందు, దీపం పెట్టడానికి ముగ్గులు వేయడంతోపాటు ఉసిరి కాయ, తమలపాకులతో అలంకరించి పసుపు, కుంకుమ దీపానికి రాసి కార్తిక దీపాన్ని అగరొత్తులతో వెలిగించారు. ముందుగా కార్తిక దీపానికి ప్రార్థన చేశారు. శంకరున్ని పూజించడంతోపాటు కార్తిక దీపాలను వెలిగిస్తే ఐశ్వర్యం సిద్ధించడంతోపాటు మంగళకరమని, శివుడంటే మంగళకరుడని, శాంతికాముడని, విభూతి ప్రియుడని, శివునిపై భక్తి పాటలు పాడారు. లోకం దృష్టిలో విభూతి అంటే బూడిద అనుకుంటాము కాని విభూతి అంటే ఘనమని అర్థం. శివున్ని తలుచుకుని నుదుట విభూతిని ధరిస్తే ఐశ్వర్యం సిద్ధిస్తుందని, అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. ఆలయంలోపల మహిళా భక్తులు కార్తిక దీపాలను వెలిగించారు.

## అంగరంగ వైభవంగా చౌడేశ్వరి జ్యోతుల మహోత్సవాలు

తాడిమర్రి నవంబర్ 17 (ప్రభాతవార్త)



ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు, ప్రత్యేక అలంకరణ భక్తుల దర్శనమిస్తున్న కోన మల్లేశ్వర స్వామి

మండల పరిధిలోని పెద్దకోట్ల గ్రామంలో భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌడేశ్వరి దేవి అమ్మవారిని వెండి ఆభరణాలు మరియు పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జ్యోతులు వెలిగించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో చిల్లవారి పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కాటి కోటేశ్వర క్షేత్రం, మండల సరిహద్దులో వెలసిన కోన మల్లేశ్వర క్షేత్రం తో పాటు మండలంలో వెలసిన పలు శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలను హాజరైన భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## కార్తీకమాసం చివరి సోమవారం ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

పెనుకొండ నవంబర్ 17 (ప్రభాతవార్త)

పట్టణంలోని శివాలయాల్లో కార్తీక మాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐముక్తేశ్వర శివాలయంలో నిర్వహించిన పూజల్లో పెనుకొండ నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ నరసింహారావు, పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర ఆలయంలో అర్చకులు పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, రేపటి సుబ్రహ్మణ్యం ,పులుగూర శ్రీనివాసులు, చెంద్రాయుడు, నంజుండ, సోము మల్లికార్జున, సాయి రమేష్ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు, భక్తాదులు పాల్గొన్నారు.

## రహదారిపై ఉన్న గుంతలు పూడ్చివేత

వజ్రకరు నవంబర్ 17 ప్రభాతవార్త

వార్త ప్రభావం


రహదారిపై ఉన్న గుంతను మట్టితో పూడ్చి వేస్తు న్న పంచాయతీ కార్మికులు

మండల కేంద్రంలోని ఏటీఎం సర్కిల్లో రహదారిపై ఉన్న గుంతలను ఎర్ర మట్టితో పంచాయతీ కార్మికుల ద్వారా అధికారులు పూడ్చి వేయించారు. ఈనెల 15న ప్రమాదకరంగా రహదారిపై గుంతలు అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు సోమవారం ఎర్రమట్టితో పూడ్చి వేయించారు. అయితే ఈ మట్టి రహదారిపై రోజు ప్రవహించే మురుగు నీటికి బురదగా మారి పరిసర ప్రాంతాలు మరింత అపరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గుంతలు పూడ్చి వేయడం ఆదాయ వనరుగా కాకుండా ప్రజా సంక్షేమం కోసం శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా ఆదివాసి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు కే. భూతన్న

మడకశిర నవంబర్ 17 ప్రభాతవార్త:

మండల పరిధిలోని టిడి పల్లి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు కె.భూతన్న ఆధ్వర్యంలో ఆదివాసి ముద్దుబిడ్డ, జార్ఖండ్ డైనమేట్ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కే. భూతన్న మాట్లాడుతూ బిర్సా ముండా గొప్ప స్వాతంత్ర సమరయోధుడని, భూమికోసం భుక్తి కోసం గిరిజన పుత్రుల బానిస బ్రతుకుల విముక్తి కోసం ప్రజల విశ్వాసాలతో ఆడుకుంటున్న బ్రిటీషర్లను మిషనరీ అధికారులను మొత్తం జమీందారీ, భూస్వామి వ్యవస్థలపై తిరుగుబాటు చేయడానికి తన జాతిని జాగృత పరిచి తెల్లదొరలను ఊచకోత కోస్తూ వారిని తరిమి కొట్టిన వెన్ను చూపని గొప్ప వీరుడు భయం ఎరుగని ధీరుడు ఆయన పోరాట స్ఫూర్తి భారతదేశానికే మార్గదర్శకం అని అన్నారు. విద్యార్థులచే ఆయన జయంతి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఎస్ హెచ్ ఎం సూర్యప్రకాష్, సి. పి. రవీంద్ర, గవ్వల రామకృష్ణ, కరణం రఘునాథరావు, పరమేశ్వర్, సరిత, చైతన్య, ముబీనా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా పశువుల నీటి తొట్టెలు

వజ్రకరూరు నవంబర్ 17 ప్రభాతవార్త


పాచి పట్టిన నీటినే తాగుతున్న మేకలు

మండలంలోని పందికుంట గ్రామంలో పల్లె కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పశువుల నీటి తొట్టి అపరిశుభ్రంగా మారి నీరు పాచిపట్టు ఉన్నాయి. మూగజీవాలు ఆ నీటినే తాగి వాటి దాహార్తిని తీర్చుకుంటున్నాయి. నీరు పాచి పట్టి, తాగడానికి ఇబ్బందికరంగా తొట్టెలు మారాయి. అంతేకాకుండా వాటి చుట్టూ పలు రకాల తీగ జాతి మొక్కలు, పిచ్చి మొక్కలు మొలచి వాటి ఆకులు కూడా నీటి తొట్టెలో పడి కుళ్ళుతున్నాయి. ఆ నీటినే మూగజీవాలు తాగాల్సి వస్తుంది. మూగజీవాలకు మాటల రాకపోవడంతో వాటి ఆవేదన వ్యక్తం తెలివితేటలు ఉన్న మనుషులే మానవత్వంతో వాటిని శుభ్రం చేయాల్సి ఉంది. వాటిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు వాటి మీద కనీస దృష్టిని కూడా సారించకపోవడంతో నీటి తొట్టెలు కాస్త మురికి కూపాలుగా మారుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి మూగజీవాలకు స్వచ్ఛమైన నీటిని అందించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## డిఎచ్‌పిఎస్ అధ్వర్యంలో వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శికి సన్మానం

అమరాపురం నవంబర్ 17 ప్రభాతవార్త


డీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానం

అమరాపురం మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఏ. నారాయణప్పని డి హెచ్‌డి ఎస్ నాయకులు స్నేహపూర్వకంగా కలుసుకొని సోమవారం ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మార్ హనుమంతు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణప్ప మాట్లాడుతూ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దళిత గ్రామాల్లో పార్టీలకతీతంగావున్నసమస్యలను పరిష్కరించుటకు శాయశక్తుల కృషి చేస్తానని మరియు ఎస్సీ ఎస్టీ ల కోసం ఎల్లవేళలా అండగా ఉంటానని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి, మల్లికార్జున్, గురుమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు

రామగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త

కార్తిక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పేరూరులోగల భోగేశ్వరస్వామి ఆలయంలో కంచుకుంట సమీపంలోని వీరన్నగుట్ట, కోనమల్లేశ్వర ఆలయం, నసనకోట, కుంటిమద్ది, పోలేపల్లి, గరిమేకలపల్లి తదితర గ్రామాల్లో శివాయాల్లో అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలతో స్వామివారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమాలు, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఈరలక్కప్పను సన్మానించిన జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు

అమరాపురం నవంబర్ 17 ప్రభాత వార్త


సమన్వయకర్తకు సన్మానం దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు బీడీ నరసింహారాజుకి ఎస్సీ సెల్ వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పదవి కేటాయించడంతో మడకశిర నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్పను తన స్వగ్రామమైన పళారంలో హేమావతి పంచాయితీ వైకాపా నాయకులతో కలిసి వెళ్లి సోమవారం కలిసి సన్మానం చేశారు. ఈసందర్భంగా హేమావతినరసింహారాజు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులుగా తనకు అవకాశం కల్పించిన వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కి, నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం నన్ను గుర్తించి పదవి అప్పగించడంతో నిరంతరం కష్టపడుతు వైకాపా పార్టీని గ్రామస్థాయి నుంచి బలపేతం చేయుటకు తన వంతు బాధ్యతగ కృషి చేస్తానని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, జిల్లాలో వైఎస్ఆర్ పార్టీ దళిత వర్గాలను ఒక తాటిపై తీసుకొని వస్తానని, దళితులకు పార్టీ తరఫున అండగాఉంటామని, అధిష్టానం ఏ పనులు అప్పజెప్పిన కష్టపడి పనిచేయడానికి కృషి చేస్తూ, రాబోవు ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, నియోజకవర్గ ఐ టీ వింగ్ గొల్లమారనపల్లి చిత్తన్న, మాజీ చైర్మన్ గోవిందరాయ, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మంజు, పో ఆప్షన్ మెంబర్ రసూల్ బాషా, ఇసి మెంబర్ నరసింహారాజు, వెంకటరమణ, మాజీ డీలర్లు హేమావతి రంగనాథ్, గొల్లమారనపల్లి రంగనాథ్, భైరప్ప, జె మంజునాథ్, పంచాయతీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిదేశ్వర, పంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు జి తిప్పేస్వామి, గోంచికార్ మంజునాథ్, వార్డు మెంబెర్ నరసింహామూర్తి, తంబాలహట్టి రంగస్వామి, కేంకేరే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శివడికి ఇష్టమైన మాసం కార్తీకమాసం..

మడకశిర టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త.



హిందువులకు కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది. శివకేశవులకు ఎంతో ఇష్టమైన మాసం కార్తీకమాసం. ఈ మాసంలో దీపాలు పెట్టి శివారాధన చేస్తే ఎంతో పుణ్యం వస్తుందని పురాణాల్లో ఉందని భోగి రామలింగేశ్వర స్వామి అర్చకులు రాజస్వామి తెలిపారు. మడకశిర పట్టణంలో శ్రీ భోగి రామాలింగేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళలు, భక్తులు కిటకిటలాడి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు రాజస్వామి మాట్లాడుతూ:కార్తీక మాసంలో ప్రదోషకాలంలో చేసే శివారాధన అనంతకోటి పుణ్య ఫలాల్ని అందిస్తుందట. కార్తీకమాస ఉపవాసాల వల్ల ఆరోగ్యం, దైవచింతన వల్ల శుభం జరుగుతుందని శాస్త్రాలు చెప్పున్నాయి. అత్యంత మహిమాన్విత మైన కార్తీక మాసంలో భక్తులు నియమ నిష్టలతో చేసే నోములు, వ్రతాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ నెల రోజులు శైవ క్షేత్రాలు భక్తుల శివనామ స్మరణతో మారు మోగిపోతాయి. శివ,పార్వతుల అనుగ్రహం కోసం భక్తులు విశేష పూజలు చేస్తారన్నారు. ఈ మాసంలో దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి కోరికలను తీరుస్తాడన్నది భక్తుల నమ్మకం అని అన్నారు. శివునికి అలంకారాలతో నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. సత్యనారాయణ వ్రతం, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. కార్తిక పురాణం రోజుకో అధ్యాయం పారాయణ చేయడం శుభకరం అని పురోహితులు రాజేష్ స్వామి అన్నారు.

## మూడు నెలలు జీతాలు చెల్లించాలని ఉపాధ్యాయుల నిరసన

రొళ్ల నవంబర్ 17 ప్రభాతవార్త:


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

జీతాలను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రొళ్ల మండలంలోని దొమ్మరహట్టి సమీపంలో గల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలలో 31 మంది ఉపాధ్యాయులు ఉండగా వాటిలో కేవలం 5 మందికి రెగ్యులర్ చేసి 26 మందికి నేటికీ మూడు నెలల జీతం చెల్లించలేదు అన్నారు. రేపటి నుంచి పాఠశాలకు బైకాట్ చేస్తున్నట్లు 26మంది ఉపాధ్యాయులు పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తూ ప్రిన్సిపల్ మైలారప్పకు వినతి అందించారు.

## విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఉపాధ్యాయ పునశ్చరణ శిక్షణ కార్యక్రమం


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి నూతన విద్యావిధానాలకు అనుగుణంగా తయారుచేయడానికి శుక్రవారం చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాలలో టీచ్ టూల్‌పై, ప్రిన్సిపల్, స్వర్ణలత, స్కూల్ అసిస్టెంట్ శ్రావణిచే ఉపాధ్యాయులకు, పునశ్చరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ ప్రధాన లక్ష్యాలు, ప్రధానంగా తరగతి గది పరిశీలన ప్రవర్తనలకు సంబంధించిన ఉత్తమ పద్ధతులను స్పష్టం చేయడం, పనితీరుకు అనుగుణంగా ఫీడ్‌బ్యాక్ అందించే నైపుణ్యాలను పెంపొందించడం అత్యంత మెరుగైన లక్షాలతో ఫీడ్‌బ్యాక్‌ను అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా లీప్ యాప్‌లో టీచ్ టూల్ అనుసంధానం, ఇష్యూ రిజల్యూషన్ ఫారం వినియోగంపై ఉపాధ్యాయులకు చేతుల మీదుగా అభ్యాసం కల్పిస్తున్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అకాడమిక్ ఇయర్ 2024-25 నవీకరణలు, ప్రీటెస్ట్ నిర్వహణ, అలాగే తరగతి గది పరిశీలనలో ఆదర్శ ప్రవర్తనలు (ఎలిమెంట్స్ 1.4(ఎ) నుండి 6.2 వరకు), ఫీడ్‌బ్యాక్ ఫారం నింపే విధానంపై దృష్టి సారించారు. రెండవ రోజు సురక్షితమైన అభ్యసన వాతావరణం సృష్టించడం, టీచర్ అవసరాలను అర్థం చేసుకోవడం, కేస్ స్టడీలను ఉపయోగించి ఫీడ్‌బ్యాక్ సంభాషణ వ్యూహాలు, 202526 విద్యా సంవత్సరం కోసం ప్రాసెస్ మార్గదర్శకాలపై సెషన్లు ఉంటాయిఅన్నారు, ఈ కార్యక్రమంలో, కార్యక్రమం పర్యవేక్షణ కోసం ఎస్ ఎస్ ఎ, విభాగం నుండి, ఏఎస్ఓ, పణి రాజ్ శర్మ, ఏపీఓ మదన్ రెడ్డి, ఎంఈఓ ప్రసూన్ కుమార్ నాయుడు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో బహిరంగ వేలాలు

-అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


లక్ష్మినరసింహస్వామి దేవస్థానం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం (నేడు) ఈ-టెండర్/సీల్డ్ టెండర్, బహిరంగ వేలాలు జరుగనున్నాయి. ఇందుకోసం ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామి వారికి భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకై ఈ-టెండర్/సీల్డ్ టెండర్‌తోపాటు బహిరంగ వేలం నిర్వహిస్తున్నారు. పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు, 13-08-25 నుండి 18-11-25 వరకు ప్రోగు చేసిన తలనీలాలు కొనగోలు హక్కుకై సీల్డ్ టెండర్, బహిరంగ వేలం జరుగనుంది. ఇదివరకే ఈ వేలాలు పలుమార్లు సరైన పాట రాక వాయిదా పడగా ఈసారైనా పూర్తి అవుతాయా లేక మరొక మారు వాయిదా పడుతాయా అన్నది నేడు తేలనుంది. ఇదిలా ఉండగా మధ్యాన్నం నుంచి లక్ష్మినరసింహస్వామి ఆలయంకు చెందిన ఆమిద్యాల, మోపిడి, చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, కోనాపురం, రాచర్ల తండా, మూలగిరిపల్లి గ్రామాల్లోని భూములను కౌలుకు ఇవ్వడానికి బహిరంగ వేలాలు నిర్వహిస్తుండటం విశేషం.

## వెల్డర్ ఖాతాల్లోని రూ.33.98 లక్షలు లబ్దిదారులకు పంపిణీ చేయండి

-పీజీఆర్ఎస్‌లో ఎంపీడీవో, డీటీలకు విన్నవించిన సీపీఎం నాయకులు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ మండలంలో డీఆర్‌డీఏ, ఉద్యాన శాఖ, హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో జరిగిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా వంజూరైన 33,98,548 రూపాయలు మొత్తం నేటికీ వెల్డర్ ఖాతాల్లోనే ఉందని వాటిని లబ్దిదారులకు వెంటనే అందించాలని సీపీఎం పార్టీ కోరింది. పట్టణంలోని మండలతహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ పి.భోగనగౌడ్‌కు ఆపార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, నాయకుడు కె.సిద్దప్ప ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఆర్‌డీఏకు సంబంధించి ఉద్యాన పంటల సాగుకుగాను రైతులకు 6,63,868 రూపాయలు, గృహనిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులకు 1,37,134 రూపాయలు, వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించి 63,392 రూపాయలు, నర్సరీలకు సంబంధించి 3,280 రూపాయలు, గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు, స్ట్రీట్ లైట్లు, కల్వర్టులకు సంబంధించి 15,96,744 రూపాయలు, గోకులం షెడ్లకు సంబంధించి మొత్తాలు 40 రోజుల క్రితమే వెల్డర్ ఖాతాల్లో జమ అయినా నేటికీ కూడా లబ్దిదారుల ఖాతాలకు మల్లించకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే సదరు బిల్లు మొత్తాలను లబ్దిదారుల ఖాతాలకు జమ చేయాలని గతనెల 10వ తేదీన పీజీఆర్ఎస్‌లో తహశీల్దార్‌కు విన్నవించినా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## పుట్టపర్తి శిల్పారామంలో ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శన

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము)నవంబర్ 17 ప్రభాతవార్త:


సాంస్కృతిక నృత్య ప్రదర్శన దృశ్యం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి శిల్పారామంలో నేడు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. సాయంత్రం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు భగవాన్ వారికి నృత్య నీరాజనం సమర్పించే వేడుకను శిల్పారామం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపూర్‌కు చెందిన శ్రీదేవి కూచిపూడి కళాక్షేత్రం బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. గురువు శ్రీదేవి మార్గదర్శకత్వంలో కళాకారిణులు చందన, ప్రతీక, అఫ్రిన్, రిజ్వానా, ఇషిత, పూజ్యస్విత, విన్య, ధన్య వివిధ నృత్యావిష్కరణలతో ప్రేక్షకులను మైమరపించారు. మూషికవాహన, మహాగణపతి, నవరసాలు, కృష్ణ శబ్దం, అంబ పాటకు జగదాంబ పరాకు, శ్రీశైల భ్రమరాంబిక, త్యాగరాజ కీర్తనలు, తాండవ నృత్యకారి ,జిల్లా మరియు నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సాంస్కృతిక వైభవాన్ని ఆనందించారని శిల్పారామం పరిపాలన అధికారి ఖాదర్ వలీ తెలిపారు.

## రాష్ట్రస్థాయికి ఆ ఇద్దరు విద్యార్థులు

గోరంట్ల, నవంబర్ 17 ప్రభాతవార్త


రాష్ట్రస్థాయికి ఎంపికైన వారితో ఉపాధ్యాయుల బృందం

మండలంలోని పాలసముద్రం ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన బేస్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామాంజులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని ఆర్డీటి స్టేడియంలో జరిగిన బేస్ బాల్ జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో కలగేరి గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి జగన్‌మోహన్‌రెడ్డి, వేలిదడకల గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థి భవితలు జిల్లాస్థాయిలో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం ఈ విద్యార్థులు కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో జరిగే రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిలు ప్రమద, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో యువతి ఆత్మహత్య

గుత్తి, నవంబర్ 17 ప్రభాతవార్త


యువతి ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

పట్టణంలోనిపాతసిపిఐకాలనీలో నివాసముంటున్న ప్రియ (22) అనేయువతి సోమవారం తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంతకాలంగా ఆమె కడుపునొప్పితో బాధపడుతూ ఉండేదని ఆమెతల్లి ఫిర్యాదులో పేర్కొంది. తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆమె ఈ అఘాయిత్యానికి ఒడి కట్టింది. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

09ATP27_09ATP27.qxd 17-11-2025 PM 10:43 Page 1



## వీరభద్రుని ఆలయంపై కార్తీక శోభ

### -పూజలు నిర్వహించి కార్తీకదీపం వెలిగించిన ఆలయ చైర్మన్ రామానందన్


లేపాక్షి ఆయంపై కార్తీక దీపాన్ని వెలిగించిన దృశ్యం

లేపాక్షి, నవంబర్ 17 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంపై కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీకమాసం పురస్కరించుకుని సోమవారం సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాంప్రదాయంలో భాగంగా ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్‌కుమార్, ఆలయ చైర్మన్ రామానందన్ ఆలయ ధ్వజస్తంభం ముఖద్వారంపై కార్తీక దీపాన్ని వెలిగించారు. దీపం వెలుగుల్లో శోభాయమానంగా కార్తీకదీపం దర్శనమిచ్చింది. లేపాక్షిలో నుండి చూసిన వారికి కార్తీకదీపం దర్శనం జరిగింది.

## సిపిఐ సీనియర్ నేత మహబూబ్‌బీ మృతి

గుత్తి, నవంబర్ 17 ప్రభాతవార్త


మహబూబ్‌బీ (ఫైల్‌ఫోటో)

గుత్తి పట్టణంలోని చెర్లోపల్లి కాలనీలో నివాసముంటున్న సిపిఐ పార్టీ ఎన్ఎఫ్ఐడబ్ల్యు విభాగ మహిళా కార్యదర్శి మహబూబ్‌బీ (52) సోమవారం మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది. ఆమె మృతి పట్ల నియోజకవర్గం సహాయ కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి రామదాసు, రామకృష్ణ, డానియల్, తదితరులు తమ సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించిన గుత్తి మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, వైకాపా ఎస్సి సెల్ మండల కన్వీనర్ మల్లికార్జునలు ఆమె అంత్యక్రియల నిమిత్తం 4 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మౌలిక వసతులు కల్పించాలని వినతి

గుత్తి, నవంబర్ 17 ప్రభాతవార్త


తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ఎస్సి, ఎస్‌టి, బిసి హాస్టళ్ళ, గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహాశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందచేశారు. విద్యార్థులకు సరైన వైద్య సేవలు అందడం లేదని, పూర్తిస్థాయిలో వార్డెన్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గోడ పత్రికలు విడుదల

వజ్రకరూరు నవంబర్ 17 ప్రభాతవార్త


గోడ పత్రికలు విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27 28న కల్లూరు లో జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరుపాక్షి సోమవారం వజ్రకరూరులో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సభలలో రైతులు ఎదుర్కొన్న అనేక సమస్యలను చర్చించి, భవిష్యత్తు కార్య చరణను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ అధ్యక్షులు ఓబులపతి, సభ్యులు గౌరయ్య, ప్రకాష్ నరసింహులు, మహబూబ్ బాషా, శివ,ఋషి తదితరులు పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన గవి సిద్దేశ్వరుని ఆలయం

### -కార్తీక చివరి సోమవారం కావడంతో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


గవి సిద్దేశ్వరస్వామికు పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు విరుపాక్షిస్వామి

పట్టణంలోని గవిమఠంలో వెలసిన గవి సిద్దేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో అర్చకుడు విరుపాక్షి స్వామి ఆధ్వర్యంలో గవి సిద్దేశ్వర స్వామికు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయం ముందు కార్తీక దీపాలు వెలిగించారు. కాగా పట్టణంలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయం, కొండపైగల బడే సోమప్ప ఆలయం, భక్త మార్కేండేయస్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కొనసాగాయి.

## ఆవాస్ యాప్‌లో...గృహ నిర్మాణ దారుల వివరాలు అప్లోడ్

### -కొత్త బయన్నపల్లిలో ఇంటి స్థలాలను పరిశీలించిన...మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి

గోరంట్ల, నవంబర్ 17 ప్రభాతవార్త


లబ్ధిదారుల స్థలాలు అప్లోడ్ చేస్తున్న టిడిపి నాయకులు

సొంత ఇంటి స్థలం ఉండి ప్రభుత్వ గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకుని మంజూరైన లబ్ధిదారుల స్థల వివరాలను పిఎంఏవై గ్రామీణ ఆవాస్ యాప్‌లో నమోదు చేసే కార్యక్రమాలను టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలకు హస్తకళల కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ హాజరయ్యారు. మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సోమవారం పులేరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తబయన్నపల్లి గ్రామంలో పిఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ కార్యక్రమంలో భాగంగా ఇళ్లు నిర్మించుకొనుటకు స్థలం ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలను ఈ యాప్‌లో అప్లోడ్ చేయడం జరిగిందని కన్వీనర్ బాలకృష్ణచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచు నరేష్, కొత్త బయన్నపల్లి వెంకటరమణప్ప, మరెడ్డిపల్లి నరసింహులు, మాజీ సర్పంచు తిప్పన్న, డీలర్ రామచంద్రారెడ్డి, డీలర్ గంగాధరప్ప, డిష్ శ్రీనివాసులు, జైపాల్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ ద్వారా దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు

### -6వ ఆంధ్ర బెటాలియన్ లెఫ్టనెంట్ కన్నల్ మణీష్ శుభన్

### -ఎన్‌సీసీలో చేరదలుకున్న విద్యార్థులకు ఇంటర్వ్యూలు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


లెఫ్టనెంట్ కన్నల్ మణీష్ శుభన్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు, విలువలు పెంపొందుతాయని -6వ ఆంధ్ర బెటాలియన్ లెఫ్టనెంట్ కన్నల్ మణీష్ శుభన్ అన్నారు. పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ కొత్త అభ్యాసకుల ఎంపిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్‌సీసీ యూనిట్‌లో చేరదలచిన డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు.


విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఈ సందర్బంగా లెఫ్టనెంట్ కన్నల్ మణీష్ శుభన్ మాట్లాడుతూ యువతలో సేవా దృక్పథం అత్యంత అవసరమన్నారు. ఎన్‌సీసీ కెడెట్లుకు అందుబాటులో ఉన్న శిక్షణ క్యాంపులు, భవిషత్తులో రక్షణ రంగంలో ఉన్న అవకాశాల గూర్చి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ నేటి యువత దేశ భవిష్యత్తు నిర్మాతలని క్రమశిక్షణతోపాటు వ్యక్తిత్వ వికాసం ఎన్‌సీసీ ద్వారా లభిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథం పెరుగుతుందని నూతన ఎన్‌సీసీ కెడెట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి బి.ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥బి.వెంకటరాముడు, అధ్యాపకులు నారాయణస్వామి, ఎం.సుధాకర్, కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బోజిరెడ్డిను కలిసిన బీజేపీ నాయకులు

### -కమీషన్ ఛైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసినందుకు శుభాకాంక్షలు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ బోజిరెడ్డికు పుష్పగుచ్ఛ అందించి శుభాకాంక్షలు చెబుతున్న బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూడ్ కేశవనాయక్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సోళా బోజిరెడ్డికు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవనాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పి.బొజ్జప్ప శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం బోజిరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగగా ఆయన పాల్గొన్నారు. ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బోజిరెడ్డికు షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు హరినాయక్, వెంకటేష్‌నాయక్, శివానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలను రచించిన కవుల గురించి తెలియజేసిన ఉపాధ్యాయుడు రామాంజనేయులు

రొద్దం, నవంబర్ 17 ప్రభాతవార్త


కవుల గురించి తెలియజేస్తున్న ఉపాధ్యాయుడు సి .రామాంజనేయులు

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక రొద్దం గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా కార్యక్రమానికి ఉపాధ్యాయుడు సి.రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై టీచ్ కాన్వెంట్ విద్యార్థులకు తిక్కన పోతన ఎర్రప్రగడ వాల్మీకి మహర్షి మొదలగు కవల గురించి వారు రచించిన గ్రంథాలను కవితలను క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం

మడకశిర టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త


వాసవి అమ్మవారి ఆలయంలో శివుడికి మహిళలు దీపోత్సవం

మడకశిర పట్టణం.లో సోమవారం వాసవి అమ్మవారి ఆలయంలో శివుడికి మహిళలు దీపాలు వెలిగించి కోరికలు తిర్చమని ముక్కులు తిర్చుకొన్నారు.వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీకమాసం సందర్బంగా శివుడికి దీపోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు వాసవి మాత పారాయణం చేశారు. అనంతరం దీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోయింది.

## వైఎస్సార్‌సీపీకు సీనియర్ నాయకుడు ఈడిగ బాబు రాజీనామా

### -పార్టీకు సేవ చేసినా గుర్తింపు లేదని వెల్లడి

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


రాజీనామా చేసిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఈడిగ బాబు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, పెన్నహోబిళం దేవస్థానం అభివృద్ధి కమిటీ మాజీ సభ్యుడు ఈడిగ బాబు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పార్టీకు ఎంత సేవ చేసినా గుర్తింపు లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తన రాజీనామాను ఆమోదించాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డిను కోరుతున్నానని తెలిపారు.

## జాతీయ రహదారిలో ఏర్పడ్డ గుంతలను పూడ్చండి

గుంతకల్లు, నవంబర్ 17 ప్రభాతవార్త


వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

జాతీయ రహదారిలో ఏర్పడ్డ గుంతలు పూడ్చాలని కోరుతూ సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీఒ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగభూషణంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ మాట్లాడుతూ గుత్తి రోడ్డు తిమ్మాపురం వద్ద మారెమ్మ దేవాలయం నుండి బళ్లారి గేట్‌కు వెళ్లే దారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయన్నారు. దీంతో వాహనదారులు ఇబ్బంది పడడమే కాకుండా, చాలాసార్లు ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరిగాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఆగిపోయిన రహదారిని ప్రారంభించి, ఏర్పడిన గుంతలను పూడ్చాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు శివశంకర్, నారాయణరెడ్డి, వనగొంది విజయలక్ష్మి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసిన రొద్దం సర్పంచ్ పి రూప.

రొద్దం. నవంబర్ 17 ప్రభాతవార్త


మంత్రి సవితను కలిసిన సర్పంచ్ పిరూప.

రొద్దం సర్పంచ్ పిరూప సోమవారం పెనుగొండ క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితాను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా రొద్దం మేజర్ పంచాయితీ కావడంతో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించింది అనంతరం మంత్రి సవితకు సర్పంచ్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం...విద్యా సామాగ్రి అందజేసిన స్నేహితులు

గోరంట్ల, నవంబర్ 17 ప్రభాతవార్త


విద్యాసామాగ్రి అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీ సత్యసాయి అక్షరజ్యోతి శిక్షణా కేంద్రం పులేరు రోడ్డులో గల ప్రశాంతి గ్రామ్ పుట్టపర్తికి చెందిన స్వర్గీయ శ్రవణమూర్తి జ్ఞాపకార్థం సెంటర్ పిల్లలకు నోటు పుస్తకాలు, అట్టలు. పెన్నులు, మిఠాయిలు, బియ్యం, తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సోమవారం అక్షరజ్యోతి శిక్షణ కేంద్రంలో శ్రవణమూర్తి స్నేహితులైన దామోదర్, నరేష్, భవాని, సాయిజ్యోతి, సాయిలీల, తదితరులు సెంటర్ నిర్వహకులైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దేవాంగం జగదీశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా దాతలకు నిర్వహకులు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి అండగా నిలవడమే సొసైటీ లక్ష్యం

### -జెండా ఆవిష్కరణలో...సొసైటీ అధ్యక్షులు రవిమోహన్ స్పష్టం

గోరంట్ల, నవంబర్ 17 ప్రభాతవార్త


జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

గౌనివారిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం 72వ అఖిల భారత సహకార సొసైటీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సొసైటీ అధ్యక్షులు రవిమోహన్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో సొసైటీ అధ్యక్షులు రవిమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఎంతో అండగా నిలుస్తోందని క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో సొసైటీల ద్వారా సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో త్రిసభ్యకమిటీసభ్యులు, ఛైర్మన్ రవిమోహన్, రంగప్ప, రామచంద్రప్ప, మలసముద్రం సర్పంచు సువర్ణ అశ్వర్థరెడ్డి, సొసైటీ స్థలదాత మోహనరెడ్డి, ఎస్‌డిఎల్‌సిఒ నారాయణమూర్తి, సూపర్‌వైజర్లు యశోదమ్మ, గోవిందరెడ్డి, గౌనివారిపల్లి సిఇఒ సాయిరాం, సోమఘట్ట సిఇఒ శంకర్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షులు

## ఆటో బోల్తా వ్యక్తి మృతి

వజ్రకరూరు నవంబర్ 17 ప్రభాతవార్త


మృతుడు తిరుపతయ్య

ఆటోబోల్తా పడి కురుబ తిరుపతయ్య (55) అనే వ్యక్తి చెందిన ఘటన సోమవారం మండలంలోని చిన్నహోతూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగ స్వామి తెలిపిన వివరాల మేరకు పామిడి మండలం రామగిరి గ్రామానికి చెందిన మృతుడు కురుబ తిరుపతయ్య వజ్రకరూరు మండలంలోని గడే హోతూరు గ్రామంలోని బంధువుల అంత్యక్రియలకు ఉరవకొండ పట్టణం నుండి ఆటోలో బయలుదేరాడు. చిన్న హోతూరు గ్రామ శివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. మృతుడితోపాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. హుటాహుటిన గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైనచికిత్స నిమిత్తం అనంతపురం కు తరలించారు. పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. భార్య బండెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల సమస్యలపై వెంటనే స్పందించాలి

### డిఆర్‌ఓ కు వినతి


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కనేకల్, నవంబర్ 17 ప్రభాత వార్త :

కనేకల్ మండల పరిధిలోని కనేకల్ క్రాస్ వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాల్సిందిగా డిఆర్‌ఓ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నో సంవత్సరాలుగా పూర్తి సమయనీ ఉపాధ్యాయుల్లా బాధ్యతతో బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, తాము ఎదుర్కొంటున్న న్యాయపరమైన , ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోతున్నాయని పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తమకు చాలా తక్కువ వేతనం మాత్రమే అందుతుండటమే కాకుండా, అది కూడా ప్రతి నెలా ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, తమ జీతాలు పాఠశాల సానిటేషన్ సిబ్బందితో కలిపి చెల్లించడం వలన మానసిక ఒత్తిడి, ఆర్థిక క్షీణత, కుటుంబ సమస్యలు తీవ్రమయ్యాయని వారు తెలిపారు.తమ విన్నపాలను పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు అందజేసినా ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన స్పందన రాకపోవడంతో నిరాశ వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, తమ సమస్యలను తక్షణంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ "మా ఉద్దేశ్యం ఎవరికి ఇబ్బంది కలిగించడం కాదు; మా జీవనోపాధిని కాపాడుకోవడమే మా లక్ష్యం" అని వారు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో, సమస్యలు పరిష్కరించకపోతే సోమవారం నుండి విధులను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వస్తుందని ఉపాధ్యాయులు తమ వినతిపత్రంలో హెచ్చరించారు. తమ సమస్యలను సానుభూతితో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఓ నీ కోరారు.

## నిరుపేదలకు సొంత ఇళ్ల కల నెరవేర్చండి

కనేకల్లు నవంబర్ 17 ప్రభాతవార్త


ఇంటి పట్టాల కోసం వినతి పత్రం సమర్పిస్తున్న ఎర్రసైన్యం

ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలైన ప్రజలకు ఇళ్ల పట్టాల స్థలాలు లేని వారికి ఇవ్వాలని ఏఐ కే ఎం ఎస్ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ సమర్పించారు. అఖిల భారత రైతుకూలి సంఘం సి నాగరాజు మాట్లాడుతూ కనేకల్ మండల కేంద్రంలో కె. కొత్తపల్లి గ్రామంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల ఉన్నారు. వీరందరూ ఎస్సీ, ఎస్,టి బి,సి మైనార్టీ కులాలకు చెందిన వారు వీరందరు కేవలం కూలిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతంలో వారికి 3 సెంట్లు, పట్టణంలో వారికి 2 సెంట్లు, పట్టాలిస్తానని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాగ్దానం చేయడం జరిగింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు కావస్తున్నది. కానీ ఇంతవరకు అమలు కాలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఇప్పుడైనా నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాల కొరకు అప్లికేషన్స్,ఆధార్ ,రేషన్ కార్డు జిరాక్స్ లతో పాటు పాస్ ఫోటోలు అర్జితో జతపరచడమైనది, కావున తమరు మేము ఇచ్చిన అర్జీలను అన్నిటిని పరిశీలించి అర్హులైన పేదలందరికీ వారందరికీ పట్టాలు ఇవ్వాల్సిందిగా డిప్యూటీ తాసిల్దార్‌ని కోరామన్నారు. మాఅర్జీలన్నీ ఆన్లైన్‌లో ఎక్కించవలసిందిగా కోరుతున్నాము, ఈ కార్యక్రమం లో అఖిల భారత రైతు కూలీ సంఘం అనంతపురం జిల్లా కార్యదర్శి సి. నాగరాజు కమిటీ సభ్యులు మల్లయ్య, లింగన్న, ఐ ఎఫ్ టి యు చిక్కన్న, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## పీజీఆర్ఎస్ పై అధికారుల అదే నిర్లక్ష్యం

### ఇష్టమొచ్చిన సమయానికి వస్తున్న మరి కొంత మంది

గుమ్మఘట్ట నవంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీ ఆర్ఎస్) పై అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు.వచ్చామా..సంతకాలు చేశామా.. వెళ్ళామా అన్న పద్ధతిలో కొంతమంది వ్యవహరిస్తున్నారు.మరి కొంతమంది అయితే ఇష్టమొచ్చిన సమయానికి తూతూ మంత్రంగా హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేసి వెళ్ళిపోతున్నారు.ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే పీజీఆర్ఎస్ లో సుమారు 20 శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంది.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట దాకా అందుబాటులో ఉండి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి, నిర్లక్ష్యానికి నిదర్శనం.మరి కొంతమంది హాజరు కాలేదు. అధికారులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి కార్యాలయానికి వచ్చే సమయానికి సగం మందికి పైగా అధికారులు అందుబాటులో ఉండడం లేదన్న విమర్శలు ఉన్నాయి.ఉన్నతాధికారులు స్పందించి పీజీఆర్ఎస్ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శివనామస్మరణతో శివాలయాలు

పరిగి నవంబర్ 17 (ప్రభాతవార్త):


సంగమేశ్వర ఆలయం భక్తజన సందోహం

మండలం లోని పలు శివాలయాలలో కార్తీక మాసం చివరి సోమవారం అయినందున భక్తులతో కిటకిటలాడాయి ముఖ్యంగాఊటకూరు గ్రామ సమీపనా ఉన్న హరిహర క్షేత్రమైన సంగమేశ్వర ఆలయం, జయమంగాళ పెన్నా నదుల సంగమం అయినా శైవక్షేత్రంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

## ఈనెల 20న చింత ఫలసాయం వేలంపాట

గుడిబండ నవంబర్ 17 ప్రభాతవార్త


పంచాయతీ కార్యదర్శి ప్రకాష్

మండల కేంద్రంలోని పంచాయతీ పరిధిలో ఉన్న చింతఫల సాయం వేలంపాటను ఈ నెల 20వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు సర్పంచ్ జి బి కర్నాకర్ గౌడ్, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్ తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ2025 26 సంవత్సరానికి సంబంధించి చింతఫల సాయం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నామని కావున ఆసక్తిగలవారు 2 వేలు రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.అలాగే వేలంపాటలో పాల్గొనే వ్యక్తులు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని,గ్రామపంచాయతీ షరతులకు లోబడి వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

